Regd No. N 45 / M. 3813

గోలకొండ కవులసంచిక

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైద్రాబాద నిజాంరాష్ట్ర పరిపాలనము

సంపుటము ౧౨ హైద్రాబాదు-దక్కన్ శా.శ.౧౮౬౦ బహుధాన్య నామసంవత్సర చైత్ర బ॥ ౪ (౧౪ ఖుర్దాద్ ౧౩౪౭ఫ.) సోమవారము సంచిక ౯౬

మదరాసులో హరిజన వర్గముల వివాహములు

మదరాసు ఏప్రిల్ ౧౪

నేడు ఇక్కడ హరిజనగోకులం ఆశ్రమములో, ఆ ఆశ్రమముయొక్క వ్యవస్థాపకులగు శంకర నారాయణయ్యర్ గారి యాజమాన్యమున హరిజనులవర్గ వివాహములు జరిగెను ౧౨ మంది వధూవరులుండిరి.

వివాహములు హిందూమత విధుల ప్రకారము జరిగిన తర్వాత సర్వవర్ణములు వారు కలసి భోజనము గావించిరి

అక్కడనే జరిగిన ఒక బహిరంగసభలో మదరాసు ప్రభుత్వమునందు న్యాయశాఖ మంత్రియగు కె. రామునిమేనన్ గారు కాంగ్రెసు పక్షమునను, ప్రభుత్వము పక్షమునను వధూవరుల నాశీర్వదించిరి.

ఢిల్లీ సోషలిస్టు మహిళామణి అరెస్టు

లాహోరు ఏప్రిలు ౧౪

ఢిల్లీలో సుప్రసిద్ధురాలగు కాంగ్రెసు సోషలిస్టు మహిళామణియగు శ్రీమతి సత్యవతీదేవి గారు ఇక్కడ అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టు పార్టీ మహాసభలో పాల్గొనుటకై వచ్చియుండగా, నిన్న పంజాబు ప్రభుత్వమువారు ఆమెపై ఒక నోటీసు జారీచేసియుండిరి ...

న్యూఢిల్లీ ఏప్రిలు ౧౫

సత్యవతీదేవిగారు ఢిల్లీకి తేబడి వదలిపెట్టబడిరి

కే. శే. నంబాకం రాఘవాచార్యులవారు

భూమ్యాదాయశాఖ ప్రత్యేకాధికారి సంచారము

వనపరిసంస్థాన సంబంధ అభియోగములో మధ్యవర్తి

ప్రచారకులకు పాదరక్ష ప్రయోగము

(గోలకొండపత్రిక)

హనుమకొండలో నీటికఱవు

వైస్రాయిగారితో ఒకటిన్నర గంటకాలము గాంధీ మహాత్ముని సంభాషణ

తర్వాతసంస్థానాధిపతులతో సంభాషించెదరు.

ఫెడరేషను అంగీకరింపజేయుటకై ప్రయత్నము

న్యూఢిల్లీ ఏప్రిలు ౧౫

నేడు గాంధిమహాత్ముడు వైస్రాయితో ౯౦ నిమిషములు సంభాషించెను. వీరి సంప్రదింపు ...

సర్కారుగారితో సంభాషణ

పిదప గాంధిగారు వైస్రాయి భవనమునుండి న్యాయశాఖమంత్రియగు సర్ యన్. ...

అధికారులు సంతలను ప్రోత్సహించదలచుట

ప్రత్యేకాంధ్ర రాష్ట్రమునకై ప్రయత్నము

సెక్రటరీ ఆఫ్ స్టేట్ గారివద్దకు రాయబారము

మచిలీపట్టణము

ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీయొక్క కార్యకారిణీ సంఘమువారు మదరాసు రాజధానిలోనుండి నాలుగు భాషా ప్రాంతములను ప్రత్యేకరాష్ట్రములనుగ ఏర్పరచుటను గూర్చిన తీర్మానమును మదరాసు శాసనసభవారు ఆమోదించినందుకు అభినందించుచు ఒకతీర్మానము చేసిరి. మరియు ఆంధ్రరాష్ట్రము ఏర్పరచదగినదని విశదముగా అంకెలతోను ఇతర విషయములతోను నిరూపణగా చూపుచు ఒక నివేదికను ఇండియా సెక్రటరీ ఆఫ్ స్టేట్ గారికిపంపుటకు మదరాసు ప్రభుత్వమువారిని ప్రార్థించిరి. మదరాసు ప్రభుత్వమువారు ఆ నివేదికను ...

కడపటి వార్తలు

గోలకొండపత్రిక

బహుధాన్య నామ సం॥ర చైత్ర బ॥ ౪

సోమవారము

సంస్థానముల సంచలనము

ప్రపంచమం దంతట స్వాతంత్ర్య వాయువులు తీవ్రముగా వీచు చున్నవి అస్పష్టవిషయము లస్పష్టీకేయుచాంచ నీయములుగా పరిణమించుచున్నవి వైజ్ఞానికాభివృద్ధి యనుకరించుచు మానవసంఘము సర్వమానవాభ్యుదయమునకు పలుయ మార్పులు కలిగించుచు ఆచరించ జేయుచున్నది మానవాభ్యుదయమున కంత రాయములు కలిగించుచున్న నిరర్థక మూఢాచారములు, నిర్హేతుక విశ్వాసములు నిర్మూలము లగుచున్నవి. ఇట్టిస్థితియందింకను నిరాధార ప్రాచీన విశ్వాసము లే శరణ్యములని పెనుగులాడు సంఘము లు నేడు గాకున్నను రేపైనను కాలగర్భమున లీనము గు ననుట నిశ్చయము

కాలానుసారము పరిస్థితులలో కలుగుచున్న పరిణామముల కన్వయించ జేసుకొని ప్రవర్తించుటవలననే నేడు "ప్రాచ్యరోగి"యని దుష్కీర్తి కి పాలైన టర్కీదేశము నేడు ప్రక్కవారలకు పక్కలోని బల్లెమై సాంఘికముగా అఖండమైన అభివృద్ధిగాంచినది, గాంచుచున్నది. నెపోలియన్ యనంతరము ముక్కలుముక్కలుగాచీలిపోయిన యిటలీసామ్రాజ్యము తిరిగి నే డన్ని విధములుగా సంఘీకృతమై ప్రపంచమునాట్యరంగమునందు సూత్రధారుని పాత్ర నిర్వహింప గలుగుచున్నది. ప్రపంచమహా సంగ్రామానంతరము నామమాత్రావశిష్టమైన జర్మనీ సామ్రాజ్యము హెర్‌హిట్లరు సారథిత్వమున సాంఘిక, ఆర్థిక, రాజకీయముగా అభివృద్ధి గాంచి రక్తపాతములేక ఆస్ట్రియా వంటి ప్రదేశము వేలిసైగపై స్వాధీనపరచుకొనినది ఇది యది యననేల, పరిస్థితుల ననుసరించి క్రమ వికాసమునకు అభివృద్ధిపథ మవలంబించిన ప్రతిదేశము ప్రతిరాష్ట్రము ప్రపంచమునందు సజీవముగా నేర్పడియుండుట నిర్వివాదాంశము.

ఇట్టి పరిస్థితుల సృష్టించుచున్న ప్రకృతి నియమము కేవలము, పాశ్చాత్యఖండములకు మాత్రమే యన వీలు లేదు అప్రకృతిధర్మవిరుద్ధము సంకుచిత దృష్టికి దానియందు తావులేదు ప్రపంచమున కంతటికి సర్వసమానత్వము గాగలదు. వర్ణవిభేదము దానియందు యేర్పడజాలదు సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానాభివృద్ధికి మార్గ దర్శకత్వము వహించిన పాశ్చాత్యఖండము ప్రాచ్య వాసులను గాఢనిద్రనుండి మేల్కొలిపినది. పరిస్థితుల ననుసరించి ప్రవర్తించుట కుపదేశించినది తపోసాదన మారంభమైనది

నేడు ప్రాచ్యఖండములో జపాను, చీనా, పర్షియా, ఆఫ్ఘనిస్తాన్ మొదలగు ప్రదేశములు అభివృద్ధిబడసి స్వాతంత్ర్య దేవతా స్థానములో అమహాలక్ష్మి ప్రసాదము బడయుట సాధించుచున్నవి భారత దేశమందు స్వాతంత్ర్యారాధన ప్రారంభమైనది కొంత వరకు సంభవించిన శుభసూచనము లప్పుడే ఆసముద్ర హిమాచలపర్యంతము లైనవి ప్రజాస్వామ్య భావము, స్వేచ్ఛ, సమానత్వ, భ్రాతృత్వములకు పుట్టినిల్లని ప్రఖ్యాతి గాంచిన ఆంగ్లేయ సామ్రాజ్యము, నాటి కాలములో సంపూర్ణ స్వాతంత్ర్యము [illegible] ... దేశసంస్థానాధిపతులు ప్రజా భారతీయులు మేల్కొని స్వాతంత్ర్య...

లక్ష్యకు ప్రయత్నించుట పూర్వము రాజుల సంస్థానముల పాలకు లొసగిన నిరంకుశ విధానముకలవారు వడ జేయు ఒకటుచే ప్రజల స్వాతంత్ర్యభావము నిరంకుశముగా రోపించబడచేయు దీనిని నిర్మూలించ జేయుటకు పరిపాలకులు ప్రభుత్వములు అనవసర నిర్బంధ విధానములవలంబించుచున్నవి ప్రజలయం దేర్పడిన యుత్సాహము ఎరియములో తమ ఆటలు సాగజాలవని వీరి నిశ్చయమై యుండును ఇట్టి స్థితియందు పరిపాలకులు ప్రజలలో యేర్పడిన నూతనభావములను ప్రశంసించి అవినమ్రగావలంబన మొనరించుటకుల చేసిన సంస్థానమున కేమి లాభము కలిగిలీనును. దీనికి వ్యతిరేకముగా అభావముల నణచివేయుటకు క్రూరవిధాన మవలంబించిన అన్యగామియై పరిణమింప వీలుగలదు

భారత సంస్థానములలో మైసూరు, తిరువాన్కూరు సంస్థానము లభివృద్ధియందు దాకస్మికములుగా పరిగణింపబడినవి సంస్థానముల దేర్పడిన అభివృద్ధివలన నేమి, పరిసర ప్రాంతములలో కాంగ్రెసు ప్రభుత్వమువలన జరుగుచున్న ప్రజానుకూల పాలనమువలననేమి ఆయా సంస్థాన ప్రజలలో తీవ్రముగు సంచలన మేర్పడి సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థానములకు ప్రజలు కృతనిశ్చయులైరి దీనివలన ప్రజలకు పాలకుల ప్రాచీనపద్ధతులు అవాంఛనీయములైనవి పాలకుల నిర్బంధవిధానములు సిమ్హలములగుచున్నవి కాబట్టి ప్రభుత్వమువారు ప్రజానుకూలమైన బాధ్యతాయుతప్రభుత్వముల స్థాపించిన ప్రజలు తమ బాధ్యతల గమనించుచు సంస్థానాభ్యుదయములకు దీక్షాకంకణబద్ధులై యుండురనుట నిశ్చయము కాబట్టి ప్రస్తుత పరిస్థితులలో పాలకులు బాధ్యతాయుత ప్రభుత్వముల స్థాపించిన పాలకులకు, పాలితులకు అవినాభావ బాంధవ్య మేర్పడిలీకును ఇది ఉభయులకు శ్రేయోదాయకము

కొన్ని మార్పులతో కాంగ్రెసు ఫెడరేషనంగీకరించునా

గాంధిమహాత్ముని అభిప్రాయము

కౌన్పూరు ఏప్రిలు ౧౪

గాంధిమహాత్ముడు ఢిల్లీకిపోవుచు నేడు మధ్యాహ్నము కౌన్పూరుదాటిరి వారిని సన్మానించుటకు పలువురు కాంగ్రెసువాదులు రైలుస్టేషనుకు వచ్చియుండిరి గాంధిమహాత్ముడు మూడవతరగతి డబ్బాలో తలగడ కట్టుకొని కూర్చుండియుండెను జనము మహాత్మునకు హరిజనసేవాసంఘమునకై ... తమ చేతులలో ... రాలెను

మహాత్మునివారు ... పని ... ఇని అడుగగా ... 'నేనేమిచెప్పవలెను' ... కౌన్పూరునకు ... మహాత్ముడు ... వెలిసీకు ... న్నరా" అనెను

ఫెడరేషను ... మహాత్ముని ... అడిగిరి, " ... "కాంగ్రెసు ఏమిచేయునో నా ... చెప్పజాలను" అనిరి. ... [illegible]

పంజాబు ముసలాను మంత్రులు ముస్లింలీగులో చేరుట

యూనియనిస్టు పార్టీ గతి ఏమి?

పంజాబు ప్రధాని సికందర్ హయాత్ ఖాన్ గారు అధికారము స్వీకరించినసి మత దురభిమానముల నణచివేసెదమని చెప్పుచుండ నేమిచేసెను? అని ఎన్నో ... 'ట్రిబ్యూన్' పత్రిక వ్రాసినది 'వారేర్పరచిన యూనియనిస్టు పక్షము సంపూర్ణముగా పద్ధతిపై నిర్మించబడినటిది కాని అది ఇపుడు కాగితములోమాత్రమే యున్నది ప్రధానియు వారితోడి ముసల్మాను మంత్రులును ముస్లింలీగులో చేరినారు ఇపుడు యూనియనిస్టు పార్టీవిధానిని పాటకోజుచ లేకని యూ, ముసల్మానులు మాత్రమేయుండు ముస్లింలీగుపార్టీని ఏర్పరచుచలయునుయు అనుకొనుచున్నను"

హిందువుల క్షేమమునకై రూ ౧౫౦౦౦ ల యజ్ఞము

హిందూసంఘము యొక్క క్షేమము నపేక్షించి వారి ద్వారమందు సనాతనధర్మ సమ్మేళనమునకు రూ ౧౫౦౦౦ల ఖర్చుతో వారి మహాత్మ్యకుండ మహాయజ్ఞము వేలంపండితుల వేదఘోషతో జరుపబడినది ఈ యజ్ఞమునే పూర్వము కురుమహారాజున్ను, రావణుడును పాండవులును చేసియుండిరట

న్యాయాధీశుడు అమానుషాద్భుతములను విశ్వసించుట

మున్షిలాల్ అనునతడు నూరి అనునతని వశములో నున్న విద్యారాం అను తనబిడ్డను తన కిప్పింపవలెనని దరఖాస్తు పెట్టుకొనెను నూరి రెండేండ్ల కింద ఆ శిశువుతోకూడ పారిపోయినట్లు దరఖాస్తులో చెప్పబడెను రాజకుమారు అనునతడు ఆదరఖాస్తున ప్రతివాదిగ పెట్టెను అతడు ఆశిశువుతనశిశువేయని వాదించెను రెండేండ్లకిందట తనబిడ్డ మరణించిన తర్వాత కొన్నిరోజులకు తానును శ్రీ లాల్ కు ఒకలేఖ వచ్చెననియు, అందులో చనిపోయిన శిశువు మరల తిరిగి యింటిలో తనవద్దకు చేరగలదని తెలిపెననియు, అప్పటినుంచి వేచియుండగా, ఒకపత్రికలో దిక్కులేనిశిశు వొకనినిగూర్చి ప్రకటన పత్రికలలో పడెననియు, అప్పుడు తాను ఆశిశువు తన శిశువేనని చెప్పి తెచ్చుకొంటిననియు రాజకుమారుడు చెప్పెను

మున్షిలాల్ దరఖాస్తును క్రింది న్యాయస్థానమువారు, రాజకుమారుడు చెప్పినట్టి అమానుషచిత్రములు జరుగవచ్చునని నమ్మి కొట్టివేసిరి అందుపై మున్షిలాలు అజ్మీర్ జుడిషియల్ కమిషనరువద్ద మురాఫా చేసికొనినాడు మురాఫా అంగీకరించబడినది

స్త్రీపేరుతో ప్రేమగీతాలు ప్రకటించిన కవికి శిక్ష

కవిగారికి పురుషులనుండి ప్రేమలేఖలు

సింహళద్వీపములో ఒకకవి తాను ఒకపుస్తకము రచించ దలచి దానికి విషయమును సమకూర్చుకొనదలచి—వాడె సింహళభాషలో ప్రకటితమగు ఒకపత్రికకు ప్రేమపూరితములగు కొన్ని పద్యములను పంపెను ఆపద్యములు "మాల్సిన్ విద్యా సునిఘి"అను స్త్రీపేర ఆ పత్రికయందు ప్రకటింపబడెను

ఆపద్యములను చదివి కొందఱు వీరితులైన యువకులు, పెండ్లియైనవారు కూడ ఆ "కవయిత్రి"కి లేఖలువ్రాసిరి అట్లు వ్రాసినవారలలో నొకరు హరిపన్ హ్యూబాఅనునతడు అతడువ్రాసిన జాబును అట్లు స్త్రీకే జాబు వ్రాసినట్టు వ్రాయని ఆక్షేపించుచు నొక జవాబు వచ్చెను

అతడు ... లో ... కవయిత్రి ... ఒక ఫోటో కూడ వచ్చెను

తర్వాత ... "కవయిత్రి"నుండి కొన్ని లేఖలు అతనికివచ్చెను అతడు ... [illegible]

పన్నుల నెగవేయవలెను

బలాత్కారముగా ఫెడరేషన్ అంటగట్టబడో చేయవలసినది

అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టు మహాసభ తీర్మానము

లాహోర్ ఏప్రిలు ౧౩

అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టుపార్టీ మహాసభ నేటిఉదయమిచట సమావేశమయ్యెను

కమ్యూనిస్టుపార్టిపై నిషేధమును తొలగించక ఇంకను అట్లేయుంచినందుకు ఆగ్రహము తెలుపు తీర్మానము నేడు ఆమోదించబడెను

లాహోర్ ఏప్రిలు ౧౪

నేడు అఖిలభారత సోషలిస్టుపార్టీ మహాసభవారు ఆమోదించిన తీర్మానములలో ముఖ్యమైనవి మూడుగలవు

ఒకటి మన్యాసంస్థానములో నిరంకుశత్వముచే బాధపడుచున్న వారలకు సహాయపడవలెనని మాట ఇచ్చుచున్నది

రెండవతీర్మానము ఫెడరేషనుకు సంబంధించినది ఫెడరేషను బలవంతముగ అంటగట్టబడునో, దేశమంతటను గొప్పఆందోళన జరుగవలెననియు, పనులు చేయువారలందరును సమ్మెకట్టుటయు జరుగవలెననియు తీర్మానము కోరుచున్నది

మీకరు, సంయుక్తరాష్ట్రములలో కాంగ్రెసుమంత్రివర్గములు రాజకీయఖైదీల విడుదల విషయములో ప్రతిష్టంభనకుఅను కల్పించుటకు వెనుదియలేదని మూడవతీర్మానము ప్రశంసించుచు, అట్టి ప్రతిష్టంభనచే మంత్రివర్గముల యొక్క గౌరవము దేశములోనేగాక వెలుపల గూడ హెచ్చినది

రెడ్డిగారితో ముచ్చలిక

(గోలకొండ విలేఖరి)

బొందుగుల ఏ పిలు

ఇది మద్యపాన నిషేధమునకు కేంద్రస్థానముగాగలదు ప్రచారములు చుట్టుపట్ల గ్రామములలో మద్యపాననిషేధప్రచారము చేయుచున్నారు శ్రీయుత బొందుగుల వారాయణరెడ్డిగారిచెండి నిషేధ పచారము చేయునటుల సర్కిల్ యిన్ స్పెక్టరుగారు ముచ్చలిక తీసుకొనినటుల తెలియుచున్నది సుప్రాజులు ముందు దౌర్జన్యపద్ధతు లవలంబించుటకు నిశ్చయించుచున్నటుల వదంతులు గలవు

భర్తను బాగుపరచితిని

ఇక ఈ భర్తకు నేను అనవసరము

లాస్ ఏ జల్సులో ఈలెబ్‌హో అనునతని భార్య అతనిని వదలిపెటదలచెను కాని అతని యందు దోషమేమియు లేదు అందుచే ఆమె కోర్టులో తాన తనభర్తను ఎట్టి కళంకము గాని లేనివానినిగ జేసితననియు ఇక అభర్తకు తనవల్ల ఉపయోగములేదనియు కాబట్టి అతనిని వదలి ఇంకొకకళంకము గలవానిని కట్టుకొని అతనిని బాగుచేయగలననియు దరఖాస్తు పెట్టుకొనెను ఈదరఖాస్తు విచారణ అనేక కోర్టులలో జరిగి, తుదకు విచారణ జరిగిన కోర్టులో న్యాయాధీశునికి ఏమియుతోచకుండా యుండె ఈలెబ్ హోతభార్య కొన్నిరోజులు తనవద్ద లేనందునతనకు కొన్నికళంకములు వచ్చెనయు, అందుచేఆభార్య ప్రస్తుతమవసరమనియు చెప్పెను

అంత ఆమె ఆభర్తనుబాగుచేయుటకు పోయెను

కర్షకసంఘములయెడలను జమీందారుల యెడను ఉండదగిన వైఖరి

గాంధిమహాత్ముని సలహా

కలకత్తా ఏప్రిలు ౧౩

ఇటీవల కిసాన్ సంఘములు అను కర్షకసంఘములవారు అవలంబించుచున్న చర్యలు మహాతీవ్రములుగా నుండి కాంగ్రెసు నిర్ణయించుకున్న లక్షణములకు భిన్నముగా నుండుటచే బాబు రాజేంద్రప్రసాదుగారును, సర్దారు వల్లభాయిపటేలుగారును వాటిని అణచుటకై ప్రయత్నించుచున్నారు మొన్న మొన్ననే పటేలుగారు బీహారులో సంచారముచేయుచు కిసాన్ సంఘములిపుడు అవలంబించుచున్న వైఖరి రష్యాదేశ సంబంధమైనదనియు, అది మనదేశమునకు తగనిదనియు ఉపన్యసించియుండిరి అందుపై పత్రికలు పటేలుగారిమాటను అమితముగా విమర్శించి ఖండించినవి ఈ కిసాన్ సంఘములు బీహారు, సంయుక్తరాష్ట్రము, కలకత్తాలలో ఎక్కువగా గలవు

ఇట్టి కిసపరిస్థితిలో బెంగాలు కాంగ్రెసువాదులు కిసాన్ సంస్థయెడ బెంగాలు కాంగ్రెసుసంస్థ ఎట్టివైఖరి నవలంబించదగునో గాంధిమహాత్ముని సలహా నడిగిరి అసమయమున కాంగ్రెసుమహాసభాధ్యక్షుడు శ్రీయుత సుభాషు చంద్రబోసుగారును మౌలానా అబ్దుల్ కలాం ఆజద్ గారును నుండిరి.

కాంగ్రెసువారలు రైతుల పరిస్థితులను బాగుచేయుటకై ప్రయత్నించుచు రైతులసంఘము కాంగ్రెసులో చేర్చుటకు ప్రయత్నించవలెననియు, కాంగ్రెసుతో చేరని స్వతంత్రములైన కిసాన్ సంఘములున్నచోట్లలో కాంగ్రెసుసంఘాలు వాటితో సంఘర్షణను పెట్టుకొనకుండా, రైతులక్షేమమునకై ప్రయత్నించుచు, రైతులను కాంగ్రెసులో చేరునట్లు చేయవలెననియు గాంధిమహాత్ముడు చెప్పెను

జమీందారిపద్ధతిని అంతమొందించక, అపద్ధతిలో మార్పులు చేసి, తుదకుజమీందారులను తాముతమభూములకుట్రస్టీలుమాత్రమే అనుకొనునట్టిస్థితికి దేవలయునని మహాత్ముడు చెప్పెను

బెంగాలులో రాజకీయఖైదీలవిడుదల విషయమై తాను బెంగాలుప్రభుత్వముతో సంభాషణలు చేయుచున్నంతకాలము ఎవరును అందోళన చేయవద్దని మహాత్ముడు సూచించెను, మహాత్ముని వచనముల విని కాంగ్రెసువారలు అట్లే నడచుకొనగలమని చెప్పిరి

సంస్కృత పండితుల విద్యలో మార్పు

కాశీపండితుల సుముఖత—

సంయుక్తరాష్ట్ర విద్యాశాఖమంత్రి విచారణ

కాశీ ఏప్రిలు ౧౩

కాశీలో అనేక సంస్కృతపాఠశాలలు గలవు ఈపాఠశాలలలో నేర్పబడువిద్య ఈకాలమునకు అంతగా అక్కరకు వచ్చుచుండుట లేదని కాశీపండితులు తలచుచున్నట్లు సంయుక్తరాష్ట్రవిద్యాశాఖమంత్రిగారు అనేకులు ముఖ్యపండితులతోటి సంభాషణలలో కనుగొనిరి.

అందుచే సంయుక్తరాష్ట్రప్రభుత్వమువారు సంస్కృతవిద్యయందు అభిమానముగల కొందరి నొకఉపసంఘముగ నేర్పాటుచేయుగలరు అఉపసంఘమువారు కాశీలో సమావేశమైవిచారణచేసి చేయుదగిన మార్పులను సూచించెదరు,

సివిక్సు, చరిత్ర, భూగోళశాస్త్రము మొదలగువాటినికూడ సంస్కృతపండితులకు నేర్పించు ఏర్పాట్లుచేయవలెనని ఒకసూచనగలదు

ఇష్తెహారు అజుమహాలె తహశీలు తా॥ నల్లగొండ మర్యాలంచ ౧ ౧౩౪౭ సాలు

ఇష్తెహారు

ఇందువల్ల సమస్తజనులకు తెలియపరచేది యేమనగా మునమ్మి అక్కినేపల్లి లక్ష్మీనారాయణరావు దేశముఖు మునమ్మి గుండంరాజు వేంకటప్పారావు సాకిన్ నోములకు బాకీ ఉండగా ఈ క్రింద ఉదహరింపబడిన నెంబర్లపై డిగ్రీచేయించినందున ఈసర్వే నంబర్ల హర్రాజు సేబారా ౧౭ వ ఖుర్దాదు ౪౭ సాలు కాగలదు. యెవరికైన ఖాహిషు ఉన్నయెడల పేషిపైన హాజరు అయ్యి సవాలు చేయవచ్చును. యెవరి సవాలు యెక్కువ ఉంటే వారి పేర సెబారాకాగలదు మరియు రకం వెంటనే ఇవ్వవలసిఉండును

దండెంపల్లి

సర్వే	ఎ.	రకం.
౩౫-౨	౧౦(౭	౩౦౪
౩౫౬	౧(౩౪	౩౪౪
౧	౧(౬	౬
౩	౩(౩౦	౧౭౬
౩౫౮	౩(౭	౩౪
౩౨౪	౧౪(౩౪	౧౫
౩౨౫	౧౨(౩౧	౧౪
౩౨౬	౭(౩౭	౧౦
౩౪౨	౦(౨౫	౧౨
౩౩౯	౦(౩౦	౧౨౪
౩౩౮	౧(౨౫	౨౭
౩౫	౧౯(౨౩	౧౨
౩౧	౧౧(౩౬	౧౪
౩౦	౯(౧౩	౫౪
౧౨౧	౬(౩౪	౪౪
౧౩౪	౩(౨౪	౧౪
౧౫౮	౮(౩౧	౪౪
౧౮౨	౯(౩౩	౬
౧౮౪	౯(౧౭	౮
౧౮౩	౧౩(౩౩	౯౪
౧౮౧	౧౪(౧౬	౧౧
౧౮౦	౧౪(౩౯	౧౨
౧౮౬	౮(౩౬	౪౪
౧౯౨	౧(౨౮	౦౪౦
౪	౧(౨౯	౪
౧౮౭	౧(౨౫	౯
౨౫౩	౧(౩౫	౨౨
౨౩	౩(౩౮	౨౪
౩౪	౦(౩౮	౧
౧౨౮	౯(౧	౬౪
౩౪౯	౩(౨౭	౨౬౪
౩౨౧	౩(౧	౨
౧౮౮	౧(౩౧	౯౪
౧౯౧	౨(౧౭	౧౭
౧౯౦	౦(౧౯	౪
౧౮౯	౧(౮	౯౪
౩౨౯	౬(౩౦	౬౪
౩౨౮	౨(౩౬	౧౭
౩౨౭	౦(౧౨	౨౪
	చెన్నారం	
౮	౯(౨౮	౯
౭	౧౧(౩౨	౧౦
౧౦	౫(౨౦	౫
౧౪	౮(౨౨	౭
౧౭	౭(౧	౬
౪౦	౮(౩౩	౬౪
౧౦౯	౧(౧	౧౨
౧౦౮	౧(౧౦	౧౫
౧౪౯	౧౦(౩౯	౯౪
౧౫౦	౧౨(౨౬	౧౨
౧౫౧	౫(౨౦	౪౪
౧౫౨	౧౦(౩౪	౯
౧౫౭	౧౦(౩౯	౧౦
౧౯౨	౧(౭	౧౪
౧౯౦	౧(౬	౨

ఉస్మానాబాదులో
౧౪౪ సెక్షన్ ప్రయోగము

ఖాక్సారుపార్టీ వారి

విచిత్ర యుత్పాతము

ఆర్యసమాజ వార్షికోత్సవములో

అలజడి

ఉస్మానాబాదు ఏప్రిల్ ౮

స్థానిక ఆర్యసమాజ వార్షికోత్సవము ౧ ఏప్రిలు తేదిన నిర్ణయింపబడియుండెను. ప్రాతఃకాలమునందె వారు కార్యక్రమ మారంభింపబడుటతోడనే ఖాక్సారుపార్టీవారు సమాజము నందు బలవంతముగా ప్రవేశించిరి. స్వచ్ఛంద సేవకులు అడ్డగించుచున్నను లెక్కించక అనవసరముగా అల్లరిచేసిరి సమాజమునకొకలికి యుత్సవము కేవలము వీరందరు వైశాఖుడు వచ్చుపోవువారల లెక్కించుచుండిరి. సమాజమునకు సమీపమునకే వీరు కలహోద్దేశముతో క్యాంపువేసిరి మధ్యాహ్నం శంకా సమాధానసమయమున వీరు బలవంతముగా లోని కిప్రవేశించి అల్లరిచేసిరి రాత్రి సభయందు పోలీసు మదద్గారు మొహితిమీం (అసిస్టెంటు డి. యస్ పి) తహసీల్దారు గారలున్నను వీరు రాళ్లువిసిరిరి. వీని రొయుదుకటులని ప్రశ్నించ తాలూకాదారుగారు విచారించుదని ప్రత్యుత్తర మొసగిరి అర్ధరాత్రియే ఈపార్టీవారిలొందరు నిష్కారణముగా కొందరిహిందువులను కొట్టిరి కీచకులకు కొందరికి పగిలినది. ఒకడాక్టరును నరకూనపరచిరి. ఆర్యసమాజోపదేశకులావలికి వెడలునపుడు వీరు "దీన్ దీన్" యను యుద్ధకేకలు వేయు కార్యములు సలిపిరి. ఆర్యసమాజ కార్యదర్శులగు బాలరావుగారిని మొత్తగా మోదిరి. ఒకరిద్దరిహిందువుల, ఆర్యసమాజికుల కొట్టుట వీరికి నిత్యకృత్యముగా గలదు. హిందువుల సౌకర్యములేమి వారలేదు. నగరమునందు ౧౪౪ సెక్షన్ ప్రయోగింపబడినది శ్రీ శ్యాము లాలుగారు యుత్సవమునకు రాకుండిన యుత్సవమేజరుగుట కష్టమయ్యేది.

(వైదిక్ సందేశ్ ౧౦-౪-౩౮)

కంటోన్మెంటు బోర్డు
ఎన్నికలు

(గోలకొండ విలేఖరి)

సికింద్రాబాదు ఏప్రిల్. ౧౧

నేడు కంటోన్మెంటు బోర్డు ఎన్నికలు మహోత్సాహముతో జరిగినవి స్త్రీలుకూడ ఓట్లలో ఉత్సాహముతో పాల్గొనిరి ఓట్లిచ్చుటకు పోలింగుస్థలమునకు వచ్చిన ఓటర్లకు ఫలహారములు యుస్థకవాటిని ఉచితముగా నిచ్చు పద్ధతులు ఆక్షేపించబడుటచే, అందువలన ఓటర్లు ఊరక అనేక సౌకర్యములు పొందిరి

హిందూస్థానములకు మూడింటికి పోటీచేయుచున్నవారలలో దందుపెంటయ్య, సాల్వేరు రామయ్య, విశ్వేశర్, దివాన్ బహదూర్ వి జేణుగోపాల్, రాయిబహదూర్ సేట్ శ్రీకిషన్ శుకదేవ్ గారలు పోటీ నుండి మానుకొనినట్లు తెలియుచున్నది. డాక్టర్ ఏ జి. నారాయణరావు, సి రంగాచారి, సాల్వేరురామయ్య యం సాచ్ గుప్తా గారలు పోటీ చేయుచున్నారు

మహమ్మదీయ స్థానములకు పోటీ చేయుచున్నవారలనుండి ఖాన్ బహదూర్ అబ్దుల్ రహీం గారు తొలగుటచే, ఖాన్ బహదూర్ అహమ్మద్ అలాఉద్దీన్, ఓ.బి.ఇ, షేక్ అహమ్మద్ గారలు పోటీలేకుండ ఎన్నుకొనబడిరి

చైనా విజయములు

హాంకాంగ్ ఏప్రిల్ ౯.

చైనా సేనలు షాంటుంగు రాష్ట్రపు ప్రధాన నగరమగు ట్సినాన్ ఫూ నగరమున ప్రవేశించెను పోయిన మూడునెలలనుండి ఈ పట్టణము జపానీయుల చేతులలో నుండెను. ఇంకను పోరాటము సాగుచున్నది

క్యాంటన్ నగరముపై జపాను విమానములనుండి బాంబులు వేయబడెను చాల నష్టము కలిగినది

ప్రపంచములోకెల్ల
గొప్ప త్రాగుడు దేశము

గ్రేటుబ్రిటను లెక్కలు

లండన్ (మెయిలుద్వారా)

మొన్న హౌస్ ఆఫ్ కామన్సులో సర్ జాన్ సైమన్ గారు ఒకప్రశ్నకు జవాబిచ్చుచు ౧౯౩౭లో త్రాగుడులెక్కలను చెప్పిరి. వాటిని బట్టిచూడ బ్రిటను ప్రపంచములోకెల్ల గొప్ప త్రాగుడుదేశము అని తెలియుచున్నది.

బీరు, స్పిరిటు వైన్-వీటివలన ౧౦౫౦౦౦౦౦౦ పౌనుల ఆదాయమువచ్చెను. అనగా ౧౯౩౭లో ౮,౭౦౦౦౦౦౦౦ గ్యాలనుల బీరు త్రాగబడినదని సమాట ఇదిగాక అత్యధికమైన స్పిరిట్సు, వైను బుడ్ల సమాచారము చెప్ప నక్కరలేదు

కాని విషయమంతయు ఇంతే గాదు. లేనిరు త్రాగుటయందు బ్రిటను ఒకఎత్తు, ప్రపంచములోని తక్కినదేశములన్నియు ఒకయెత్తు ప్రతియేట బ్రిటనుదేశములో సరాసరిన ఒక్కొక్కరు ౧౧ పౌనుల లేనీరు త్రాగినారు. ఒక్కొక్క కుటుంబములో ౨౦౦౦కప్పుల లేనీరు తయారగును, కావున, ప్రతివాడును రోజుకు సరాసరిన ౧రు కప్పుల లేనీరు త్రాగుచుండెనని అర్థము

ఈ లేయాకులో నూటికి ౯౦ పాళ్లు భారతదేశమునుండియు, సిలోనునుండియు వచ్చును అంగ్లజాతియంతయు దీనికి అలవడియుండుటచే ౨౦౦౦౦౦౦౦మందికి పనిదొరకును, తేయాకు పరిశ్రమలో పెట్టుబడి పెట్టబడిన ధనము ౧౦౦౦౦౦౦౦౦ పౌనులకు మించియున్నది

ఇంత త్రాగినను, బ్రిటను యొక్కదక్షిణీయులు బ్రిటీషువారు కోట్లకొలది కాఫీ త్రాగుదురు, ఇతరములను త్రాగెదరు. పాలు మాత్రమే ౩౦౦౦౦౦౦౦౦ గ్యాలనులు త్రాగబడినవి

శారదా శాసనపు సవరణ
చిత్తు చట్టము

వైస్రాయిగారు ఆమోదించిరి

న్యూఢిల్లీ ఏప్రిల్ ౧౨

గతవారము కేంద్ర శాసనసభవారిచే ఆమోదించబడిన బాల్యవివాహ నిషేధశాసనపు సవరణ చిత్తుచట్టము (శారదా శాసనపు సవరణ చిత్తు చట్టము)నకు గవర్నరు జనరలు (వైస్రాయి)గారు ఆమోదించిరి.

అందుచే అదిఇప్పుడు ౧౨ ఏప్రిలు ౧౯౩౮ నాటి ఇండియాగెజెటుద్వారా చట్టముగా నిర్ణయింపబడినట్లు ప్రకటింపబడగలదు

గ్రంధ నిషేధము

హైదరాబాద, ఏప్రిల్ ౧౪

ప్రయాగ నివాసియగు గంగాప్రసాదు ఎం ఎ గారి పొత్తము "హిందూధర్మ వివేచనము"ను గ్రంథము రాష్ట్రమునందు నిషేధింపబడినది ఆగ్రంథములోకి దాని భాషాంతరీకరణములు రాష్ట్రమునందెచ్చటనున్నను ప్రభుత్వమువారు స్వాధీనపరచుకొందురు

బస్సు గ్యారేజిలో
అగ్ని తాండవము

హైదరాబాద, ఏప్రిల్ ౧౪

నిన్న రాత్రి సుమారు ౧౦ గంటలకు అఫ్జల్ గంజియందలి రైల్వేబస్సు గ్యారేజిలో నిప్పంటుకొనెను తత్ఫలమే పైరు బ్రిగేడువలన చల్లార్పబడినది. ఒకరికి మోచేతివరకు కాలినది

జర్మనీ ఆస్ట్రియా సమ్మేళన
మునుగూర్చి ఆస్ట్రియా
అభిప్రాయము

నూటికి ౯౯.౭౫ వోట్లు

అనుకూలించుట

వియన్నా, ఏప్రిల్ ౧౦

ఆస్ట్రియా జర్మనీలో చేరవలెనా కూడదా యను విషయమున ఆస్ట్రియాప్రజల అభిప్రాయము నిర్ణయించుటకై ఓట్లు తీసికొనబడగా మొత్తము ౪,౨౮౪,౩౯౫ ఓట్లు లెక్కకు వచ్చెను, అందు ౪,౨౭౩,౮౮౪ ఓట్లు ఆస్ట్రియా జర్మనీల సమ్మేళనమునకు అనుకూలముగనుండెను. అనగా నూటికి ౯౯.౭౫ ఓట్లు అనుకూలముగ నుండెనన్నమాట

ఈఓట్ల ఫలితమును డాక్టర్ సీస్ ఇన్ క్వార్ట్ గారు "వస్వర్ట్సహేల్"లో ప్రకటించిరి దాని తర్వాత హెర్ బర్ కెల్ గారు హెర్ హిట్లర్ గారిని ప్రశంసించుచు బ్రాడ్ కాస్టు ఉపన్యాసము గావించిరి హెర్ హిట్లర్ గారు బర్లినులో ఛాన్సెలర్ ఆఫీసులోనుండి సమాధానమిచ్చుచు ఈఓట్ల ఫలితము అనుకొనినదానికంటె చాల గొప్పదిగ నున్నదనిరి, ఇట్టి ఫలితమునకై జర్మనీప్రజ లందరికిని కృతజ్ఞత తెలిపిరి

జర్మనీ సామ్రాజ్య
విస్తరణోత్సవము

వియన్నా. ఏప్రిలు ౧౧.

ఇక్కడజర్మనీసామ్రాజ్య విస్తరణోత్సవము జరుపబడెను జర్మను రాజ్యములో ఆస్ట్రియా చేరినట్లు ప్రకటించుటకై హెర్ హిట్లర్ గారు బౌసూహాలుకు పోవునపుడు చూచుటకై సుమారు ౧౦౦౦౦౦మంది జనులు స్వస్తిక్ ధ్వజములతో వీధులలోను గుంపులుగుంపులుగా చేరియుండిరి బౌర్గామాస్టర్ వియన్నా నగరముయొక్క శ్రొత్తమేయరు గారిచ్చిన స్వాగతమునకు సమాధానమిచ్చుచు, "వియన్నాను నేనొక ముత్యముగ భావించెదను దానికి తగినస్థానమును నేనిచ్చెదను." అని చెప్పిరి

బంగారి ప్రభుత్వము
రాజీనామా నిచ్చుట

డిలాడియర్ గారు

ప్రభుత్వము నేర్పరచుట

ప్యారిస్ ఏప్రిల్ ౧౨

౭ ఏప్రిలునాడు సెనేటు బ్లుంగారి పైనాన్సు బిల్లును (అర్థిక చిత్తుశాసనము) గూర్చి చర్చించి చనుగూడ చర్చించక పూర్తిగా ౨౨౩-౪౯ ఇరుపక్షముల ఓట్లతో నిరాకరించెను దానిపై బ్లుంగారి ప్రభుత్వము రాజీనామా నొసగెను

బ్లుంగారి ప్రభుత్వమునందు ఉపాధ్యక్షుడగు మాన్సియర్ డిలాడియర్ గారు క్రొత్త మంత్రివర్గము నేర్పరచుటకు సమ్మతించిరి

నేడు మంత్రివర్గములో ౨౨ మంది సభ్యులుందునట్లు నిర్ణయించిరి.

అంతకుముందే "నేషనల్ సోషలిస్" పార్టీవారు డిలాడియర్ ప్రభుత్వమునకు తోడ్పడరాదని తీర్మానించిరి

డిలాడియరుకు ఆశేకచిక్కులున్నవి ఫులాభాలో చాలినంత మెజారిటీ లేక యుంజనీయు అందరు ఒక్కసారిగ సమ్మె కట్టగలరని యున్నారు

హైందవ ధర్మపోటీలు

(అమ్మకోలు శిష్యులు)

[illegible]



సారస్వతగుచ్ఛము

ప్రబోధము

పంట్రంగి కేశవరావు

ఆంధ్రా! ఆంధ్రుడవో, ఆ వాంధ్ర జన
హాస్యాంభోనిధికిన్ దేలిసి
యాంధ్రత్వంబును జంపుఅంధుడవో!
రాష్ట్రాంధోళనవిద్యలో
అంధ్రాభ్యాసమె నేర్వజాలక,
ఆ వాంధ్రార్య ప్రజాస్వేచ్ఛకై
అంధ్రత్వంబును కూలికిచ్చెదవు,
ఛీ! ఆంధ్రావనీ ద్రోహివై.

లోకాలోక విశాలవ్యాప్తిగని ము
ల్లోకమ్ములన్ బాడగా
బ్రాకన్, స్వేచ్ఛగ, నాంధ్రకీర్తిలత మన్
బ్రాపందికసాయిలో
దాకన్ పంచమునుస్వరంబు,కానియిపుడా
తల్లిన్, ఇహిర్లోకభా
షాకాంతా మణిచెంత, కాంగ్రెసుకు,
అజ్ఞాబద్ధసంతృప్తులై
నీకాంక్షన్ జనుదేరమంచు బిలువన్
సిగ్గేటు లేదోకదా!

మాటకుముందు కాంగ్రెసను
మాన్యపదంబువచించి రాష్ట్రపో
రాటముజంపి అంధ్రసుతులన్
చెరవారికి నప్పగింపుదురేల
పాటిది బుద్ధితీక్ష్ణత! స్వభావము
కాంగ్రెసు మార్చునే! నిరా
ఘాటముగా వడిన్ జనుడు
కాంగ్రెసు గింగ్రెసు లేమిజేసినన్.

బహుధాన్య

శతావధాని రామలింగశాస్త్రి

వెలిగించిరట స్వీయభాష మొలకలువెట్టు
నింపుగా శ్రీరాణ్మహేంద్రపురిని
శాసించిరట శత్రుసమూహమ్ము
కనువెట్టగా నోరుగల్లు పురిని
రక్షించిరట దీనరక్షణ క్షమముగా
హంపీ విజయనగరంపు లక్ష్మి
తెరపించిరట కొండవీటి దుర్గమ్మున
నరుల నొక్కరి కొక్కరగుట,
మాతెలుంగు నృపాలుర మహితగుణులు
వారి చిహ్నంబులివ్వి దెవ్వారికైన
కలుగయేనివచించి సౌఖ్యమ్ముసిదవె
పరమసుఖదమ్మ! బహుధాన్య వత్సరమ్మ!
గోదావరీ మంజులోదార తీరాన
విహరించగాలి నే పీల్చినాము
దివ్యకృష్ణానదీ సైకతమ్ములగర
డేల నే విశ్వగలిచినాము
తుంగభద్రానదీ తుంగవీచి కలపై
సులువు దోపగ నీద గలిగినాము
బొబ్బిలి ప్రాతబావుల విక్రమాపాది
నీరమ్ములను నేత్రావ గేర్చినాము
మేమునుజ పూర్వులే గాద మేయశక్తి
మాయెదల నెందు వేనియు మసలునేమొ
తెలుపు పూర్వాపరమ్ములు తెలియునీకు
పరమసుఖదమ్మ! బహుధాన్య వత్సరమ్మ!

ఉగాది

శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనము

భావి పురాతనంపు పెను
పర్వతపంక్తుల సందులో యవ్వి
తావహమెట్లు జొత్తునని యా రవి
చెంచెడు తెల్గుపాంథుడా
త్రోవనొసంగ కాలమను
తొయ్యలి కస్తురి బొట్టుతీర్చినో
నా వెలుగొందెనూత్నరుచి
నాథముగాడి మనోజ్ఞమూర్తియై

గోకమీ పుత్రుండు కర్ణుండు కవులను
బాడుచక వెలిచ్చు పుణ్యదినము
పంచాంగముల్ విని స్వామియందు దేవుని
గుడికి రుద్రాంబిక వెడలుదినము
ఎండ కన్నెరుగని కండచిక్కని మేని
మలువుష్టు రాయశే మరిడు దినము
తోలిమొగ్గమాంచాల,తొంగిచూపులనాస
బాలుండు బొంగరాక వదలుదినము

ఇంటనింట తెల్గులు తలంటుదినము
వేప పూవును మామిడి పిందియతను
పెనగు బాలురచే పెట్టబెల్లమైన
లేక యాంధ్రుడు గాదించె లేమినేడు.

ఎవ్వడు తెల్గు అంకె నెలు
గెత్తిన ఛంబది బూరటిల్లగా
త్రొవ్వున వార్వనింటి రిపు
కూటమిపిల్లల బోలెవక్కుమ
న్నెవ్వడు బొబ్బపెట్టుడు న
హోనన మహాపరి పంధివాహినల్
నవ్వడితేక మంతనము
నల్పును రయమొకో మాదెనోయనన్.

ఆట్టి తెలుంగుబిడ్డ యిపు
డక్కట విస్మృతి భావి వీధులం
బుట్టడు శత్రుమిత్రులవ
బుట్టడు జో, తన జన్మహక్కు యీ
మట్టికి నోచుకోడె చల
మార స్వభాషయు నామగోత్రముల్
గట్టిగ తేరి మాయగ సగర్వము
గా నడుకంగ జెల్లదే.

పూర్వసంతముల్ తరమ
పుట్టుక భోగులు కట్టెమోపులన్ వా
డలనమ్మ బాల్యడిరి భాగ్య
విధానము తారుమారుగా
బ్రాతిన్యథావిలాపముల
వంమరప్రాజ్ఞుల త్రోవగారు భో
గాల సతిలద్యజించిగువార
గకారు బిగించిసాగుడీ.

వత్సరారంభము

వెం. రా. అవధాని

ఆంధ్ర సామ్రాజ్యమనుభానుం డస్తమించి,
యాంధ్రవీరుల పౌరుష మడుగుబట్టి
పెద్ద రాత్రిపోయె; నదిగో! వేగుచుక్క
తూర్పునవొడమె! తిరిగి సంతోషమొదవు
అంధ్ర రాష్ట్రోదయమ్మున, స్వస్తమైన
స్వీయ తేజంబులిరిగి పుంజీభవించి,
అంధ్రులందఱు నొక్కటే యనుచుంజాటు
నాంధ్రవత్సర మారంభమైన నేడు!
మాతృ భాషాభిమానమ్ము మంట గలిపి,
యాత్మ గౌరవమనుమాట సవలం ద్రోసి
మన గృహమ్మున పరుల పెత్తనము నిల్పు
వృద్ధులకుగల్గుంగాక సద్బుద్ధి నేడు!
అల్ప సంఖ్యాకరక్షణమను నెపమున
నధిక సంఖ్యాకులగు వారి నణచిపెట్టి
యధికులను నల్పులట్లు చేయందలంచు
వృద్ధులకుగల్గుం గాక సద్బుద్ధి నేడు!
"నన్నగిలినట్టి యాంధ్ర భాషాప్రసక్తి
అల్పమైనట్టి దేశ సేవానురక్తి
హైన్యతనుగన్న యాత్మీయ క్షేత్రభక్తి
జృంభితంబ"యి, కోర్కెలు సిద్ధించెడు!

కేమి సందేశమిడెదు నీ విపుడు చెపుము
పరువపు బైరుపంటల క
కషాయముగల్గగ గుందుపుత్రులి
త్రతి భవదీయదర్శన వికాంతే ము
దావహా పూర్వకంబుగా
బరువడివచ్చు చుండిరదె!
పాడుచు మంగళగీతికల్ సమా
దరణమొనర్చి వారి పరి
తాపముం బాపుము నూతనాబ్దమా!
పలువురొకచోట గుమిగూడి భావి భాగ్య
ఫలకమును జూచికొనగ భవత్సు జన్మ
దినము కొఱకు నిరీక్షించు తనయులకును
తావకాశీస్సు విడుమమ్మ భాసమలర.
ఈవు బహుధాన్యమవు నీవు నింపుగూర్పు
కర్షకులమమ్మ మేము నీకొఱకు కొఱకు
సాగుబడిం జేసెదము ధాన్య సంగ్రహమ్ము
దయను సమకూర్పు నూతనాబ్దమ్మ మాకు

స్వాగతము

దేవులపల్లి వేంకటచలపతిరావు

ఆంగుదె చిర యాంధ్ర సోదరులు నిను
[illegible]
[illegible]
స్వాగతి [illegible] బహుధా [illegible]!

మంగళ విదె గొనుమమ్మ నూత్నదేవి
పరమపావని బహుధాన్య వత్సరంబ
అంధ్రదేశము నీకార్తి యనుగుచిన

తిరువాన్కూరు దుర్భర పరిస్థితులు

పత్రికా స్వాతంత్ర్యము సున్న

పెద్దపెద్ద జీతములతో క్రొత్తక్రొత్త ఉద్యోగములు

[గోలకొండ విలేఖరి]

మదరాసు ఏప్రిల్ ౧౩

త్రిరువాన్కూరు సంస్థానములో మహారాజు గారి పరిపాలనక్రిందనే బాధ్యతాయుత ప్రభుత్వపద్ధతిని నెలకొల్పు ఉద్దేశ్యముతో తిరువాన్కూరు సంస్థానమందు స్థాపించబడిన తిరువాన్కూరు కాంగ్రెసుయొక్క ప్రతినిధులు కొందరు ఇపుడు మదరాసులో నున్నారు వారలు ఇటీవల తిరువాన్కూరు ప్రస్తుత దివానుగారి ఉద్యోగకాల పరిమితిలో మరి ౫ ఏండ్లు హెచ్చించుట తిరువాన్కూరు ప్రజలకు సంతోషప్రదమని మదరాసు పత్రికలలో ప్రకటించబడినదానిని ఖండించుచు, ప్రస్తుతదివానులగు సర్ సి. పి. రామస్వామయ్యరుగారి హయాములో తమస్థితి దుర్భరముగ నున్నదని ఘోషించుచు ఒక ప్రకటన గావించినారు.

అందు మొదట పార్లమెంటులో ఆర్లు వింటర్టన్‌గారు సంస్థానములు బాధ్యతాయుతప్రభుత్వము నెలకొల్పుటలో బ్రిటిషు ప్రభుత్వమువారి ఆటంకమేదియు లేదని ప్రకటించినతర్వాత రామస్వామయ్యర్ గారు బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకు మరియే ఆటంకములు గాని చెప్పజాలక తిరువాన్కూరు కాంగ్రెసును అణచివేసి బాధ్యతాయుత ప్రభుత్వము కావలెనని కోరువారు లేకుండజేయుటకు పూనుకొనిరని చెప్పబడినది.

ఇంతేగాక "వాక్స్వాతంత్ర్యముగాని, బహిరంగ సభా స్వాతంత్ర్యము గాని, పత్రికాస్వాతంత్ర్యముగాని లేదు. సంస్థాన కాంగ్రెసు యాజమాన్యమున ఒక్కొక్క బహిరంగసభయైనను జరుపబడుటకుముందే అట్టి సభలు సంస్థానములోని నాలుగు జిల్లాలలో యూనియంలందు నిషేధించబడినవి. ప్రజలను భీతావహుల జేయుటకు యత్నములు చేయబడుచున్నవి. ఇటీవల త్రివేంద్రముముండి క్విలను వరకును, కొట్టాయంనుండి ఆలిప్పేవరకును సేనలు సంచరించుటయు, ఆలిప్పేలో కూలి పనివాండ్రు చేరియుండు వారలపై లారీఛార్జిలు చేయబడుటచే వారలలో కొందరు మరణించుటయు గౌరవనీయులగు పౌరులవెంట ఖుఫ్యాలను పంపుటయు ఇందుకు నిదర్శనము"లని గలదు

"ప్రభుత్వ విధానములనుగాని, చర్యలనుగాని ప్రతికూలముగ విమర్శచేయుపత్రిక సెంసరీయరు. రెండుపత్రికలకున్న లైసెన్సులను, ముందు

మరికొందరు మైసూరు కాంగ్రెసు నాయకుల అరెస్టులు

(గోలకొండ విలేఖరి)

శివపుర (మద్దూరు) ఏప్రిలు ౧౩

నేడుదయము మైసూరు కాంగ్రెసు అక్టింగు అధ్యక్షులగు హెచ్. సి. దాసప్పగారును, వెంకటప్పగారును, కె. సి. రెడ్డిగారును వరుసగా జాతీయపతాకము స్థాపించరాదని ఆజ్ఞ నుల్లంఘించినందులకై అరెస్టుచేయబడిరి కె. సి. రెడ్డిగారు తమతర్వాత పనిచేయుటకు కె. టి. భాష్యంగారిని నియోగించిరి.

కాంగ్రెసు కార్యకారిణీ సంఘమువారును, విషయనిర్ణయ సభలో ప్రతినిధులును కాంగ్రెసు పతాకా సత్యాగ్రహమును జరుపుచుండుటకే నిర్ణయించిరి

గా తెలియబరచకయే, వార్తాపత్రికలను రెగులేషను క్రింద రద్దుచేసినారు. తక్కిన పత్రికలకు జాగ్రత్తయను హెచ్చరికలుపోయినవి. ప్రభుత్వమున కిష్టముకాని దేనినైనను తిరువాన్కూరు పత్రికలలో ప్రకటింపజేయుటకష్టముగాగలదు.

"నేటి తిరువాన్కూరు పరిపాలనమందు ఎన్నడును లేనంతదోకరకరమైనఅంశము వ్యాయశాఖ స్వాతంత్ర్యమునకు భంగము కలిగించుచున్నారని ప్రజలలో ఒక నమ్మక మేర్పడుట ఇటీవల ఒక రాజద్రోహ నేరములో నేరస్థుడు నిరాకరించిన సత్యవాదమును కేవ్కాటులు లేక యుండుట వలన ఈనమ్మకము ఎక్కువ దృఢపడినది

"ప్రభుత్వ ఆదాయవ్యయములు చాలక్లిష్టస్థితిలోనున్నవి పరిపాలన తలభారము అగ్రహము కలిగించునంత ఎక్కువగానున్నది. కొన్ని ఏండ్ల క్రింద నెలకురూ౩౦౦౦లుగనుండిన దివానుగారి జీతము ఇపుడు రూ౫౦౦౦లకు హెచ్చించబడినది. గొప్పజీతములతో క్రొత్త ఉద్యోగములు సృష్టించబడుచున్నవి. ఇవన్నియు దివానుగారి దయాధర్మములే."

వ్యభిచారము

వ్యభిచార దురాచారము మాన్పుటకు నేడు ఎన్నోచట్టములు వెలువడుచున్నవి ఈ వ్యభిచారము ఎప్పుడుపుట్టినదో ఎప్పుడుపుట్టినదో యూహించుటకు వీలులేదు వేదకాలమున సత్యయుగముల చే నిండియుండిన ఈభారత దేశములో వ్యభిచారముండెడిదని పురాణాది గ్రంథముల వల్ల మనకు విదితమగుచున్నది. ఇంద్రుని సభయందు రంభామొదలగు స్త్రీలు వుండెడివారని వారనేకుల తపములు భంగపరచిరని మన మెరుగుదుము. మేనకతో విశ్వామిత్రుడూ, హరిణి అను దేవవేశ్యతో పర్వతమునియూ కూడి స్వర్గభ్రష్టులై తపస్సులుభంగమై అనేక కష్టములు పొందిరని భారత భాగవతాది గ్రంథములు తెలుపుచున్నవి నారాయణకవచములో కవి కొన్ని ధర్మరక్షకులు వల్ల నివారింపబడునని యున్నది వీనిని బట్టిచూడగా వ్యభిచారము యుగములనుండి కూడ వచ్చుచున్నదని తెల్లమగుచున్నది వారు గృహముల నివసింపక తమమూలముల నివసించుచూ, ఫలములుభుజించుచూ, కందమూలములను భుజించుచూ, కామ, క్రోధ, మద, మాత్సర్యములను అణగద్రొక్కి తపమాచరించబోతే వ్యభిచారము వెంటతగిలినది

ఇక నేటికాలమునకు వత్తము ఈ వ్యభిచారము నేడు స్వేచ్ఛగా ప్రతిదేశమందూ, ప్రతిమతమందు, ప్రతిజాతియందూ తన ప్రభావము ఏమాత్రమూ తక్కువగాకుండ ప్రబలియున్నది కొద్దిగనో గొప్పగనో ప్రతి కుటుంబములోను కూడా వుంటుందని చెప్పవచ్చు ఈపిశాచి అన్నివర్ణములలో ప్రవేశించినది

భారతీయులు

పతిధర్మమును నుసరించి సతియూ, సతిధర్మము ననుసరించి పతియు యావజ్జీవితము కష్టనష్టములకు సుఖదుఃఖములకు సాయపడు లోకరీతిపై నోకరు ఆధారపడి జీవనము చేయవలసినవారు. ఆంధ్రులు వారికి వివాహలిచ్చుట అవమానము తిరిగి వివాహములులేవు ప్రథమ దాంపత్యము సరిగా వర్తింపక లేనిచో ఆమె పుట్టింటపడివుండవలసినదే, పురుషుడు తిరిగి వివాహము చేసుకొనవచ్చును. ఈకారణముచేతకూడ వ్యభిచారము వృద్ధిపొందుచున్నది స్త్రీకి తిరిగి వివాహమున్నచో ఆమె వివాహ మాచరించునేకాని వ్యభిచరించదు వివాహమునకు సంఘము వప్పదు భర్త దర్వర్తనుడగును. ఆమెను రానీయడు ఆమెకు కామేచ్ఛ చావదు అప్పడామె వ్యభిచరించును గనుక ఆయుష్మతి భార్యాభర్తలు విడిపడినప్పుడు ఆమెకు ఇష్టమైనచో పెండ్లి చేసుకొనగలందులకు సంఘము సమ్మతించిన కొంతవరకు ఈ వ్యభిచారఘోరము తగ్గును.

బీదలు

బీదలు వారికిష్టించి పని చేయ నిష్టముండదు చిన్నతనములో వారికి విద్యనేర్పుటకు ధనములేక చెప్పించుదాతలు లేక వారి జీవితములు నిరాధారములగును వారు ఎలాగూ ధనార్జన చేయులేక ఈ వ్యభిచారమే వృత్తిగా చేసుకొందురు పురుషులు స్త్రీలను ఇంటికొకరిదగ్గరకు తీసుకువెళ్లిందుకు వారిదగ్గరకొంత వారిదగ్గర కొంత తీసుకొందురు ఈ పోసుగుడుతనమే వారి జీవనాధారము. ఇక స్త్రీలు వాడిని నిందావిగా మదోన్మత్తునిచేసి వాడిదగ్గర చేరోవావలారో రూపాయలో లాగుతారు. ఈ బీదలకు కొన్ని వుచితంగా అన్నవస్త్రాదిలిచ్చి విద్యనేర్ప

మద్యపాన నిర్మూలము

(ఒక విలేఖరి)

వేంనూరు ఏప్రిలు ౧౦

యధిరకోలూకాలోని ఈగ్రామమువందు పరిటాల నారాయణరావుగారి ప్రయత్నమువలన మద్యపాననిషేధము ఫలించినది. ప్రజలు తాము స్వయముగా గాక తమబంధువులనుండి యూమురభ్యాగము మాన్పించుటకు ప్రయత్నించుటకు ప్రమాణముచేసిరి

పారశాలలు అవసరం అట్టి పాఠశాలలుండిన చో కొంతమంది బీదలు వాటిలో చేయుదు కొంతవరకూ ఈ పిశాచి వ్యభిచారము తగ్గును

బాల్య వితంతువులు

ఈవ్యభిచారము కొంతవరకు బాల్య వితంతువులనుకూడ లొంగదీయుచున్నది, ముక్కుపచ్చలారని శిశువులను వైధవ్యముపొంది రావని వైరాగ్యబోధచేయుడం మొదలెడతారు. అరవైఏళ్ల అవ్వా డెబ్బై ఏళ్ల తాతా గదిలోకూర్చుని గుసగుసలాడుతోంటె పసిబాలికకు వైరాగ్య మెట్లుకలుగును? వారి కామేచ్ఛ ఎట్లుపోవును? తలబోడిచేసినా, తనువులు బోడికావని, వారి కామేచ్ఛ నావద్దువారికి ఏ కలిసిన యువకునితోనో వ్యభిచరిస్తారు. ఈవితంతూ ద్వారా పూర్తిగా నిర్మూలమవుటకు కొన్ని ప్రబల ప్రయత్నములు అవసరం నేడు చాలామంది తీసివేయుచున్నారు కాని ఇంకాకొందరు సనాతనులు పెళ్లిళ్లు చేయక ఈపాపమునకు గురియగుచున్నారు

గోషా పద్ధతి

వ్యభిచారమునకు గోషాకూడా ఒక కారణమే అవవచ్చు. ఏలన గోషాలో పరదాలో బుర కాలలోవుండుటంచేత మనుష్యులను ఎక్కువగా చూడకపోవుటచేత కలిసిమెలిసి తిరగకపోవుటచేత వారికి మనుష్యులయందు ఆసక్తి ఎక్కువగావుండును స్త్రీపురుషులు కలిసిమెలిసి తిరుగుచుండినచో లోకరీతియందు లోకరీతి గాఢమయిన మమతవుండదు. వారుకూడ మనలాగనే అనుభావముతోచును మనకుకూడ కొంతవరకూ కట్టిపడును. పరదాలోవుండుటచేత పురుషుడేన గా ఏదో అమూల్యపదార్థమని తలచెదరు. అంతేకాక కలసిమెలసి తిరుగుటకలవాటులేని కారణముచేత పురుషుని పేరుచెప్పినమాకూడా వారికి దురుద్దేశ్యమేతోచును. వారికి మనస్సులంతటి దుర్బలత గావుండును నలుగురిలోనూ తిరిగినచో వారికి మనోబలమేర్పడును. పురుషులు సోదరులని వారికి తోచును స్త్రీపురుషులు ఒకరికొకరు మాటలగులయందు రంగస్థలములందు సభలయందు కలిసిమెలిసి తిరిగినచో ఆ ఎబ్బెరము తొలగిపోవును. ఒక స్త్రీని మరియొక స్త్రీమాచిన ఎట్టిభావ మేర్పడుచున్నదో ఒక పురుషుని మరియొక పురుషుడు చూచిన ఎట్టిభావము ఏర్పడుచున్నదో అట్టిభావమే స్త్రీ పురుషులలోకూడ ఏర్పడును. కావున మన సోదర సోదరీమణులు ఈహాడు గోషావదిలి స్త్రీ పురుషులు కలిసిమెలిసి తిరుగుచూ ఈ వ్యభిచారమును మాన్ప ప్రార్థన

ఎ. సి. సీతాదేవి

తుదకు జంజీబారు ప్రభుత్వము లొంగుట

వివాద పరిష్కారమునకు ఉభయపక్ష ప్రతినిధుల సమాలోచనలు

(క్రొత్తఢిల్లీ ఏప్రిలు ౧౨

జంజీబారు ప్రభుత్వమువారు జంజీబారులవంగములనుగూర్చి వచ్చిన వివాదమును పరిష్కరించుటకు మార్గములనాలోచించుటకై భారతీయుల ప్రతినిధులను సమావేశపరచవలెనని ఇండియా ప్రభుత్వమువారు యాచించినారు అందుకు జంజిబారు ప్రభుత్వమువారు ఒప్పుకొనినారని ఇండియా ప్రభుత్వమువారు ఒక ప్రకటనలో వెల్లడి చేయుచున్నారు జంజీబారులోని భారతజాతీయ సంఘమున్ను (ఇండియన్ నేషనల్ అసోసియేషన్) ప్రభుత్వమువారును ఒక్కొక్క ప్రతినిధిని పంపగలరు ఇండియా ప్రభుత్వమువారు బోజ్మన్, ఐ. సి. యస్. గారిని ప్రతినిధిగపంపినారు బోజ్మన్‌గారు ౧౯౩౭లో "వెండర్ కమిటీ" విచారణసమయములో జంజిబారు భారతీయులకుతోడ్పడుటకై పంపబడియుండిరి

దయ్యంతోటి ప్రాణం కూడా పోయినది

ఢిబ్రుఘర్: ఏప్రిల్ ౧౦.

బలవంత్ గోవింద్ అనునత డొక దయ్యాల మాంత్రికుడు ఆతడొక స్త్రీ మరణమునకు కారకుడాయెనని నేడు ఢిబ్రుఘర్‌లో మొదటితరగతి మేజస్ట్రేటుఅగు ఒమరుద్దీన్‌గారివద్ద విచారణ చేయబడుచున్నది.

ఆతడెవరితోను పంపుటకు కారకుడయ్యెనను కేసున్నదో ఆ స్త్రీకి దయ్యముపట్టినట్లు అనుమానముండెను. అందుచే దయ్యాల మాంత్రికుడగు గోవిందను పిలిపించిరి. అతడు దయ్యమును వదలించుటకై ఆ స్త్రీని కొట్టగా, ఆమెకు చాల గాయములై, వాటితో ఆమె ఎన్నిరోజుల తర్వాత మరణించెనని పోలీసువారి కేసు

అమెరికా దేశీయుడు యోగాభ్యాసమునకై చేరుట

జె. హెచ్. హేగ్ అను అమెరికా దేశీయుడు తన కశములో భోగములు సన్నిటిని వదలి యోగసాధనకై బొంబాయికివచ్చినాడు అతడు బొంబాయిలో గోపద సముద్రమునకు ఏదురగనున్న యోగాశ్రమములో (శ్రీయోగేంద్రునివద్ద యోగవిద్య నేర్చుకొనుటకై చేరినారు

ఉంకారే: ఏప్రిలు ౧౧

పాటియాల సంస్థానము యొక్క గాజుకురను శ్రీయుత ప్రకాశానంద్‌స్వామి గారు ౧౬ ఏండ్ల వయస్సుగల భార్య జీవించియున్న తనకుమారునికి రెండవవివాహము చేయదలచగా, సంభాలలోను, దేవపూర్ ప్రజలలోను ఆగ్రహము జనించి, వారలు ఆవివాహము నాపివేయించుటకై అధికారులను కోరిరి

"వారంరోజులలో వసూలు కావలయును"

(గోలకొండ విలేఖరి)

జలంధూరు ఏప్రిలు ౧౨

సామాన్యముగా ప్రతిసంవత్సరము రబ్బీశిస్తులు ఖుర్దాదు మాసాంతమువరకు చెల్లింపబడుచుండెను. ప్రభుత్వమువారి దుర్లలుషహిత మిటులనేకులు కాని యీసంవత్సరము పంటలకు రైతులకు తగినంతవర్షము లేనందున రాష్ట్రము సందధిక భాగములో పైరు నష్టమైనది. దీనివలన పశువులకు సహితము మేత లేకపోయినది. రాష్ట్రమునందేర్పడిన క్లిష్టపరిస్థితులు గమనించుచు ప్రభుత్వమువారు రబ్బీశిస్తులలో సగము ౯ రోజుల వాయిదాచేసి తమ రైతుఅభిమానము ప్రపంచమునకు విదితపరచిరి.

ఇప్పటి తహసీల్దారుగారు ౧౫ అర్దిబెహెష్ట్ తేదిన గ్రామములకు నేగెదారు, గిర్దావరులను వసాలీలనుపంపి ౪ ఖుర్దాదువరకు మొత్తం రకం వసూలు చేయవలయుననియూ, ఖ్యాతిలేకయుగాజరిగిన ఆయాగ్రామాధికారులను పటేలు పట్వారీలతోపాటు వసూలు చేయుటకుగాను తహసీలు సేగెదారులు మొదలగువారు తొలగింపబడుదురని ఆజ్ఞలు ప్రసాదించిరి. ప్రభుత్వమువారు కొన్నిజిల్లాలకు బరాయింపాలు, కొన్నిటికి మాఫీలు సగమంత వీరిటులేల ప్రవర్తించుచుచున్నారో తెలియుటలేదు. కొట్టి ప్రభుత్వమువారు యీఖుర్దాదంతమువరకైన వసూలుపరచకు లాపిచేసిన రైతులు పంటనష్టమువలన గ్రామాంతరములకు బంపి విక్రయింప జేయుట కవకాశమేర్పడును. అటులైనను శిస్తులకు రైతులకు తగినంతయు అభించుచున్నారని సందేహము గలదు.

క్షామబాధితుల దుస్థితి

(గోలకొండవిలేఖరి)

బీదరగడ ఏప్రిలు ౧౫

అత్రాఫుబల్దా జిల్లాలోచేరిన బీదరగడ్—గూడూరు—పదిడిపల్లి—జనపల్లి—బ్రాహ్మణపల్లి—రాఘవాపురము మొదలగు గ్రామములలో క్షామము అధికముగా గలదు. ఇంతలో అంతలో పునాసలు యెనిమిరకలయిపోయినవి. రబ్బీపంట అనలేపండలేదు వేసినవిత్తనములు భూమిలో మాడిపోయినవి ఇప్పుడు రయితులకు తిన తిండిలేక మలమల మాడుచున్నారు. పంటలు నశించుటవాది సాహుకారు అప్పులిచ్చుట మానినారు. నదిహోమదినములనుంచి రబ్బీశిస్తులు వసూలుచేయుచున్నారు రయితు శిస్తు చెల్లించలేని హీనస్థితిలో గలదు. శిస్తులకై అనేక దిక్కులు పెట్టబడుచున్నవి. పశువులకు మేతలేదు కొన్ని పశువులు వరంగల్ ప్రాంతములకు ఆడవులకు పంపించబడెను. క్షామబాధితమైయున్న జిల్లాలకు ప్రభుత్వమువారు రబ్బీశిస్తులో సగము బరయుండా యిచ్చినారు. మహా ఘ. వ. ప్రభువుగారు యీజిల్లాయు క్షామబాధితులపై దృష్టిమరల్చి రబ్బీశిస్తు పూర్తిగ మాఫీయిచ్చి తకావిద్రవ్యసహాయము మొసగి రయితులుద్ధరింపవలయునని వేడుకొనుచున్నారు

The only Leading National *Bi-weekly* of the Andhra Provinces.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume 12 | **Hyderabad-Dn.** | **Monday 18 th April 1938** | **Number 96**

మదరాసు ప్రధానికి ఉద్యోగమునకై వచ్చినవాని బెదరింపు

పోలీసు కమీషనరుకు టెలిఫోను

మదరాసు: ఏప్రిల్ ౧౨.

రాయపురం వైద్య శాలలో డిస్పెన్సరీ డాక్టరుగా పనిచేసి, విడుదల చేయబడిన సచ్చిదానందరావు అను అండమాను ఖైదీ గత శనివారము నాడు సాయంకాలము ఛాంబర్సులో మదరాసు ప్రధాని సి. రాజగోపాలాచారిగారి ఇంటికిపోయి ఆచారిగారిని తనకేదైన ఉద్యోగమిప్పించవలసినదని అడిగెను. అతని విషయమై విచారించగలనని ప్రధాని ఎంత చెప్పినను, ఆ వచ్చినవాడు వినక మొండిపట్టు పట్టి, గందరగోళము చేయుటకు ప్రారంభించెను.

రాజగోపాలాచారిగారు వెంటనే పోలీసు కమిషనరుకు టెలిఫోను చేయగా, వారువచ్చి ఆ క్రొత్తవానిని అరెస్టుచేసి జెయిలులో పడవేసిరి.

నేటి మధ్యాహ్నమతనిని పలుగురు పోలీసు అధికారులు ప్రధాన రాజధాని మేజస్ట్రేటువద్దకు తీసికొనిపోవుచుండగా, అతడు తప్పించుకొన యత్నించుచు "ఇన్‌క్విలాబ్ జిందాబాద్" అను కేకలు వేయుచుండెను. [illegible]

జాగీరుఅధికారుల సానుభూతి

(గోలకొండ విలేఖరి)

[illegible]

సుబేదారుగారి రైతు ప్రేమ

(గోలకొండ విలేఖరి)

[illegible]

భారతదేశములో మోటారుపరిశ్రమ

గుంటూరు: ఏప్రిల్ ౧౭.

[illegible]

హరిద్వారములో అగ్ని ప్రమాదము

[illegible]

పరిశ్రమలకు ఆర్థిక సహాయము నిర్ణయపు యంత్రము

[illegible]

ప్రభుత్వమువారి నిర్బంధవిధానము

అంతమొందించుటకు నిశ్చయింపబడిన

మైసూరుప్రజల శాసనోల్లంఘనము

సంస్థానమునందంతట పతాకసత్యాగ్రహము సలుపుటకు నిశ్చయింపబడుట

శ్రీ కె. టి. భాష్యం, మరియు ౫ గురి అరెస్టులు

శివపురము, ఏప్రిల్. ౧౫.

కాంగ్రెసు కన్వెన్షన్— కాంగ్రెసు [illegible]

కాంగ్రెసువారి నిశ్చయము

[illegible]

భాష్యంగారి సందేశము

[illegible]

కార్యకారిణి సంఘ యెన్నికలు

[illegible]

సత్యాగ్రహ దినము

[illegible]

ఆజ్ఞోల్లంఘనము

[illegible]

మావిద్యుక్తకర్తవ్యము స్వచ్ఛముగాగలదు. మేము అనిర్బంధ శాసనోల్లఘనమునకు నిశ్చయించితిమి. ఉల్లంఘించితిమి. దేశమునందు [illegible] ప్రభుత్వమువారిపై గలదని స్పష్టముగా ప్రజలకు [illegible]

ఆంధ్రపత్రికయొక్క క్రొత్త సంపాదకుడు

కీ. శే. నాగేశ్వరరావుగారి అల్లుడు డిక్లరేషను ఇచ్చుట

మదరాసు

దేశోద్ధారక నాగేశ్వరరావుగారి మరణముచే వారిపేర ప్రచురింపబడుచుండిన ఆంధ్రపత్రికను ఇప్పుడు వారిఅల్లుడగు [illegible] సంపాదకుడుగను, ప్రింటరు మరియు పబ్లిషరుగను నుండుటకు డిక్లరేషను నిచ్చిరి. "భారతి" మాసపత్రికకుగూడ వారే సంపాదకులు [illegible]

ప్రజాసేవకులకొక మనవి

— సు సీ తం దు

[illegible]

మధ్యరాష్ట్ర మంత్రివర్గము

నాగపూర్: ఏప్రిల్ ౧౫

[illegible]

"తెలుంగు లేఖ"

చాదర్‌ఘాటు హైస్కూలు తెలుగు మాసపత్రిక

[illegible]

బొంబాయి: ఏప్రిల్ ౧౬

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Balakrishna Reddy